## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గోండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 70 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00





## స్పెషల్ లీవ్ పిటిషన్‌పై
# విచారణకు సుప్రీం తిరస్కరణ

- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50 శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- పాత పద్దతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 : సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచా రణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్

2లో



## బిసి రిజర్వేషన్లపై
# వెనక్కి తగ్గేది లేదు

-న్యాయనిపుణులతో చర్చించి ముందుకు - స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత - కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు - మెట్రో రెండో దశపై సిఎస్ ఆధ్వర్యంలో కేబినేట్ సబ్‌కమిటీ - డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు -తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయలు - హాజరు కాని కొండా సురేఖ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్16 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు

2లో

# ధాన్యం రైతులను ఇబ్బంది పెట్టవద్దు

- ఐకెపి కేంద్ర సిబ్బందికి కడియం హెచ్చరిక



(ఆకాంక్ష న్యూస్)

జనగామ, అక్టోబర్ 16 : రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే రైతులను.. కేంద్ర నిర్వాహకులు ఇబ్బంది పెడితే సహించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో వారికి సహాయంగా ఉండి తగిన విధంగా చేయూత ఇవ్వాలన్నారు. నమిలిగొండలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య ఉన్నా రైతులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం- రైతు ప్రభుత్వమని దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ ఏడాది నుంచి ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా అందించడానికి ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయం తీసుకుందని కొనియాడారు. ధాన్యం కొనుగోలు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రైతులకు మద్దతు ధరలు ఇవ్వడం, పూర్తి ధాన్యం కొనడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు.

# సురేఖ ఓఎస్డీ గురించి తెలియదు

- తన కుమార్తె ఏం మాట్లాడిందో కూడా తెలియదు
- కాంగ్రెస్ నేత కొండా మురళి



(ఆకాంక్ష న్యూస్)

హనుమకొండ, అక్టోబర్ 16 : మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ విషయం తనకేమీ తెలియదని ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. తన కుమార్తె సుస్మిత హైదరాబాద్‌లో ఏం మాట్లాడిందో తెలియదన్నారు. స్మార్ట్ ఫోన్ చూడటం తనకు రాదని చెప్పారు. సిమెంట్ కంపెనీ యాజమాన్యాలను సుమంత్ బెదిరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఓఎస్డీ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్దకు

2లో

## మావోయిస్టులకు
# వరుస ఎదురుదెబ్బలు

- ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు
- లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 : మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా..

2లో

## వ్యూస్ మాయలో
# విలువలు మరిచిపోతే ఎలా ?

- చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
- చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
- ఇలాంటి వాటిని తొలగించండి... భవిష్యత్‌లో పెట్టకండి...
- లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జన్నార్ హెచ్చరిక



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 16 : వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు.

2లో

## మీడియాకు ఎక్కి
# రచ్చ చేయవద్దు

- కొండాసురేఖకు మీనాక్షి నటరాజన్ సున్నిత హెచ్చరిక



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 16 : తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి

2లో

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను
# దర్శించుకున్న మోడీ

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం
- పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు



(ఆకాంక్ష న్యూస్)

శ్రీశైలం, అక్టోబర్ 16 : కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జున స్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న

2లో

# రష్యా చమురు విషయంలో మాట్లాడలేదు

## ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,అక్టోబర్16 :రష్యా చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తుందని, ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ తనతో ఫోన్‌లో మాట్లాడారని కూడా ట్రంప్ చెప్పారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. బుధవారం ఇద్దరు నాయకుల మధ్య ఎటువంటి ఫోన్ సంభాషణా జరగలేదని ప్రభుత్వం గురువారం తెలిపింది. గురువారం జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించింది. బుధవారం ఇద్దరు నాయకుల మధ్య ఎటువంటి ఫోన్ కాల్ జరగలేదని స్పష్టం చేసింది. బుధవారం వైట్ హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేస్తామని భారత్ హామీ ఇచ్చిందని, ఉక్రెయిన్ యుద్ధంలో మాస్కోను ఒంటరిగా చేయడానికి ఇది పెద్ద అడుగు అని ట్రంప్ అభివర్ణించారు. ట్రంప్ వ్యాఖ్యలను అటు భారత విదేశాంగ శాఖ, రష్యా కూడా ఖండించాయి. ప్రస్తుత అస్థిర పరిస్థితుల్లో దేశంలోని వినియోగదారుల ప్రయోజనాలకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుందని, తమ దిగుమతి విధానాలు ఆ లక్ష్యం మేరకే ఉంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు స్థిరంగా ఉంచడానికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. మరోవైపు రష్యా విదేశాంగ శాఖ కూడా ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించింది. భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు ఎంతో ముఖ్యమని, డిస్కౌంట్ ద్వారా పొందుతున్న చమురు వల్ల ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని రష్యా విదేశాంగ శాఖ పేర్కొంది.

# ఆసియా కప్ హీరో తిలక్ వర్మకు సన్మానం

## - సన్మానం చేసిన మెగాస్టార్ చిరంజీవి





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్16 :ఆసియా కప్ హీరో, యువ క్రికెటర్ తిలక్ వర్మ మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో 'మనశంకరవరప్రసాద్‌గారు' చిత్రం షూటింగ్ జరుగుతోంది. ఈ సందర్భంగా సెట్ కు వచ్చిన తిలక్ వర్మను చిరు సత్కరించారు. ఇటీవల ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా సాధించిన ఘన విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మను అభినందించారు. హైదరాబాద్‌కు చెందిన యువ సంచలనం తిలక్ వర్మ టాలెంట్, అంకితభావం , పోరాట స్ఫూర్తిని మెగాస్టార్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో భాగంగా, మూవీ సెట్‌లో తిలక్ వర్మ కేక్ కట్ చేశారు. చిరంజీవి స్వయంగా అతనికి ఆసియా కప్ ÷నైల్ నాటి ప్రత్యేక ఫోటోను బహుమతిగా అందించారు. ఈ అరుదైన క్షణంలో చిరంజీవితో పాటు హీరోయిన్ నయనతార, దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి, కాస్ట్యూమ్ డిజైనర్ సుష్మిత కొణిదెల కూడా పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి, అభిమానుల నుండి ప్రశంసలు దక్కుతున్నాయి. దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ÷నైల్లో తిలక్ వర్మ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ విజయం తర్వాత పలువురు క్రీడా ప్రముఖులు, రాజకీయ నాయకులు అతడిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇప్పుడు మెగాస్టార్ నుండి అభినందన అందుకోవడంతో తిలక్ వర్మ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి నటిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదలైన 'మీసాల పిల్ల' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని రికార్డులు సృష్టిస్తోంది. ఈ సినిమాతో మెగాస్టార్ బాక్సాఫీస్ వద్ద మరో పెద్ద హిట్ కొట్టడం ఖాయమని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మహేశ్ గౌడ్, విరీనాక్షిలతో మంత్రి కొండాసురేఖ భేటీ

## - నా సమస్యలను కాంగ్రెస్ పెద్దలకు వివరించా
## - పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 16 : తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి విరీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చర్చించారు. గత కొన్ని రోజులుగా తనకు సంబంధించి చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించారు. నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న డ్రామాను వారికి వివరించారు. భేటీ అనంతరం కొండా సురేఖ విరీడియాతో మాట్లాడారు. నా సమస్య పరిష్కరించేం దుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. సెటిల్ చేస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. మిగిలిన విషయాలు వారే చూసుకుంటారని భరోసాతో వెళ్తున్నా అని మంత్రి సురేఖ తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని ఇబ్బంది పెడుతున్నారని నేతల వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలు, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలన్నీ వివరించినట్లు తెలుస్తోంది. విరీనాక్షి నటరాజన్‌ని తాను ఇవాళ కలిశానని చెప్పుకొచ్చారు మంత్రి సురేఖ. తాను చెప్పాల్సింది చెప్పానని తెలిపారు. జరుగుతున్న విషయాల గురించి కాంగ్రెస్ పెద్దలకు వివరించినట్లు చెప్పుకొచ్చారు. వాళ్లు ఏ నిర్ణయం తీసుకున్నా సరే పాటిస్తానని స్పష్టం చేశారు. తన ఆలోచనలు, ఇబ్బందులని కాంగ్రెస్ పెద్దలకు చెప్పానని వివరించారు మంత్రి కొండా సురేఖ.పార్టీ పెద్దలు కూర్చొని మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. జరిగిన విషయాలన్నింటినీ విరీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లానని.. భారం అంతా పార్టీ పెద్దలపైనే ఉంచానని స్పష్టం చేశారు. విచారణ చేసి త్వరలో నిర్ణయం చెబుతామని పార్టీ పెద్దలు చెప్పారని పేర్కొన్నారు. పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా.. వారు ఇచ్చే ఆదేశాలను పాటిస్తానని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# మల్లోజుల బాటలో ఆశన్న

## సిఎం విష్ణుదేవ్ ఎదుట లొంటుబాటు

రాయపూర్,అక్టోబర్16 :మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన అగ్రనేత ఆశన్న ఛత్తీస్ గడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ఎదుట లొంగిపోయాడు. ఆయన ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నాడు.ఇప్పటికే మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లొంగిపోయిన సంగతి తెలిసిందే.ఛత్తీస్ గడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న ఆశన్న అలియాస్ తక్కళ్లపల్లి వాసుదేవరావు జనజీవన స్రవంతిలో కలిశారు. ఆయనతో పాటు 130 లొంగిపోయారు. ఆశన్నతో పాటు 130 మంది మావోయిస్టులను(130 నీబిఠ।స ఔజీలీజీబె) బీజాపూర్ పోలీసులు బస్సులో తరలించారు. ఈ క్రమంలో లొంగిపోయిన నక్సలైట్లందరూ తమ వద్ద ఉన్న ఆయుధాలను అప్పగించి సరెండర్ అయ్యారు. వరుస పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు ఆయుధాలు వదిలి పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. అగ్ర నేతలు కూడా సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానం ముగించి.. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు.

# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

మొదటి పేజీ తరువాయి

నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు. లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

# బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

మొదటి పేజీ తరువాయి

వెళ్లాలని కేబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విరీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన %-% ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్%-%2 టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్%-%2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సిఎస్ అధ్యక్షతన కేబినేట్ సబ్‌కమిటీ వేశారు. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోవిరీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పలు రంగాలకు భూకేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిరదని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. 'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండిరచిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికలో మద్దతు ఇవ్వండి

## సిపిఎంను కోరిన పిసిసి చీఫ్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్16 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌కుమార్ యాదవ్‌కు మద్దతివ్వాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం జరుగుతున్న పోరాటంలో ప్రభుత్వంతో కలిసి రావాలని సీపీఐ(ఎం)ను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఎం కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో ఆయన భేటీ అయ్యారు. పార్టీ నగర కమిటీతో చర్చలు జరుగుతున్నాయని, ఈ నెల 20న జరిగే తమ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో నిర్ణయాన్ని ప్రకటిస్తామని జాన్‌వెస్లీ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. దీనిపై మహేశ్‌కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు.

# సురేఖ ఓఎస్టీ గురించి తెలియదు

మొదటి పేజీ తరువాయి

సుమంత్ కోసం పోలీసులు రావడం.. మంత్రి కుమార్తె సుస్మిత అడ్డుకోవడం తదితర పరిణామాల నేపథ్యంలో హనుమకొండలో కొండా మురళి మీడియాతో మాట్లాడారు. నా కుమార్తె, అల్లుడు లండన్‌లో ఉన్నారు.. అక్కడ వ్యాపారం చేస్తున్నారు. నా బిడ్డకు పదవి ఏమీ లేదు.. ఆమె ఏ పార్టీలోనూ లేదు. మంత్రి ఛాంబర్‌కు ఇప్పటివరకు నేను వెళ్లలేదు. భద్రతా కారణాల వల్ల వేర్వేరు కార్లలో నేను, సురేఖ వెళ్తాం. సీఎం రేవంత్‌రెడ్డి నాకు ఎమ్మెల్సీ ఇస్తామన్నారు.. ఇస్తారు. ఆయన సీఎం కావాలని కోరుకున్న వారిలో నేనూ ఒకడిని. సీఎం, మంత్రి పొంగులేటి మా ఇంటికి వచ్చారు.. నన్నెందుకు టార్గెట్ చేస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు.

# మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

మొదటి పేజీ తరువాయి

చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం.

# స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ

మొదటి పేజీ తరువాయి

దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?

మొదటి పేజీ తరువాయి

చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

# స్వీట్ షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

మొదటి పేజీ తరువాయి

డేట్ లేదని అధికారులు తెలిపారు. మిఠాయిలల్లో ప్రమాదకరమైన సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు నిర్ధారించారు. వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. దీపావళి గిరాకీ ఎక్కువగా వస్తుందని నాసిరకంగా టన్నుల కొద్దీ స్వీట్స్ తయారు చేస్తుండటంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు హెచ్చరించారు. నిబంధనలు పాటించని స్వీట్ షాప్స్‌కి నోటీసు లు, భారీ పెనాల్టీలు విధించినట్లు తెలిపారు.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

మొదటి పేజీ తరువాయి

ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

పెద్దపల్లి,అక్టోబర్16(ఆకాంక్ష) : బొంకూరి సంతోష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం, నిఖిత్ ఆద్వర్యంలో గురువారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ తన కొడుకు ప్రథమ వర్ధంతి సందర్భంగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం ద్వారా చేసిన సేవతో తన కుమారుడి ఆత్మకి శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం బలోపేతానికి పటిష్ట చర్యలు



పెద్దపల్లి,అక్టోబర్16(ఆకాంక్ష) : బీసీ సంఘం బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆదేశాల మేరకు నూతన నియామకాలు చేపట్టామని అన్నారు. బిసిల సత్తా చాటేందుకు ఐక్యంగా ముందుకు సాగుదామని ప్రతిన బూనారు. సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి కొమురయ్య యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులుగా గోవిందుల ఎల్ల స్వామి, ఎలిగేడు మండల అధ్యక్షులుగా బింగి రాజు, మండల యూత్ అధ్యక్షునిగా మొలుగూరి పరశురామ్ గౌడ్, జూలపల్లి మండల జనరల్ సెక్రటరీగా అమిటిషెట్టి శ్రీనివాస్, కనగర్తి గ్రామ అధ్యక్షులు పారిపెల్లి తిరుపతి, నాగులపల్లి గ్రామ అధ్యక్షులు కందుకూరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు అమీరిశెట్టి రాజారెడ్డి లని నియమించారు. బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని, బీసీల హక్కులకై పోరాడుతామని నూతనంగా నియామకమైన వారు తెలిపారు.

## చరిత్రలో నిలిచేలా బందును విజయవంతం చేయాలి

### -తెలంగాణ బీసీజేఏసీ నేతల పిలుపు




పెద్దపల్లిటౌన్,అక్టోబర్16(ఆకాంక్ష) : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులను నిరసిస్తూ ఈనెల 18న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లె హరికృష్ణయాదవ్, జాతీయ బిసివిద్యార్థి సంఘం జిల్లాఅధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, ఆర్టీసీ యాజమాన్యం బస్సులు నడపవద్దని, విద్యాసంస్థలు మూసివేయాలని, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు. బహుజనుల ఆగ్రహ సెగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా చారిత్రక ఘట్టంలో ప్రతీ బిసి పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు బందులో పాల్గొనేలా ఒప్పిస్తామన్నారు. బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీనాయకులు రాజం మహంత కృష్ణయాదవ్, అలువాల రాజేందర్, సన్నిహిత్ యాదవ్, రాకేష్ తదితర్లు పాల్గొన్నారు.

# 18న రాష్ట్రవ్యాప్తంగా బంద్ విజయవంతం చేయాలని పిలుపు



రామగిరి,అక్టోబర్ 16 (ఆకాంక్ష): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించుట కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ తీరును మరింత బలపరిచే దిశగా చర్యలు వేగవంతమయ్యాయి. ఈ క్రమంలో జాతీయ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు ఇజ్జగిరి సాకేత్ మాట్లాడుతూ... బీసీలకు సరైన రిజర్వేషన్లు లభించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. సమాజంలో అన్ని రంగాల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించేందుకు రిజర్వేషన్లు అత్యవసరం అని అందుకే జాతీయ బీసీ సంఘాల జేఏసీ పిలుపునకు ప్రతిస్పందనగా ఈ నెల 18న జరుగనున్న రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌ను విజయవంతం చేయాలని ప్రతి బీసీ సంఘం, విద్యార్థి, యువకుడు కట్టుబడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బీసీల అభ్యున్నతికి పోరాడే ఈ బంద్ కేవలం ఒక నిరసన కాదు, సమాజ సమానత్వానికి బాటవేసే చారిత్రాత్మక ఉద్యమం. ప్రభుత్వం బీసీల వాణిని గౌరవించి రిజర్వేషన్ పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు న్యాయం జరిగేలా అందరం ఒక్కటిగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సంధవేణి గణేష్, వర్షిత్ పటేల్, బండారి అనిరుద్, సాయి భవాని కృష్ణ, అశ్విత్, అరవింద్ తదితరులు పాల్గొని బంద్ విజయవంతం కావాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ప్రజా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించనున్నట్లు నేతలు తెలిపారు. బంద్ విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం, పట్టణం, విద్యాసంస్థల్లో బీసీ సంఘాలు సమన్వయం చేసుకుని చైతన్య ర్యాలీలను నిర్వహించాలని నేతలుపిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వంబీసీల హక్కులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు బీసీ సంఘాలు, విద్యార్థి సంస్థలు, యువజన సంఘాలు బహిరంగ మద్దతు తెలుపుతున్న నేపథ్యంలో ఈ ఉద్యమం విస్తృత స్థాయిలో కొనసాగనున్నట్లు తెలుస్తోంది.

## సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

### - ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్
### - నలుగురు వాలంటీర్లకు యాదవ్ ట్రస్ట్ గౌరవ వేతనం




పెద్దపల్లి,అక్టోబర్ 16:(ఆకాంక్ష) : యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.వారి అంకితభావాన్ని గుర్తించి,ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున మొత్తం రూ.18వేల ఆర్థిక సహాయం అందించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయం.సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత.వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా, ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ గౌరవ వేతన కార్యక్రమంలో సహకరించిన గంట రాములు యాదవ్, మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్,గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మేకల కొమురయ్య యాదవ్,మల్లెత్తుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

### - రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆసుపత్రులలో ఒకటిగా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి
### - నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి - పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన కమీషనర్

పెద్దపల్లి,అక్టోబర్-16(ఆకాంక్ష) : రోగులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి సిబ్బందిని వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.గురువారం వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆసాంతం పరిశీలించి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా పెరిగినందున మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులు సిబ్బంది ను కమిషనర్ ప్రశంసించారు.రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆస్పత్రులలో ఒకటిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రదర్శన నిలుస్తుందని, ఇదే స్ఫూర్తి భవిష్యత్తులను కొనసాగించాలని కమిషనర్ సూచించారు. జిల్లా ఆస్పత్రిలో వైద్యులంతా సకాలంలో విధులకు హాజరవుతూ ఔట్ పేషెంట్ సేవలలో పాల్గొనాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.నూతన ఆస్పత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్కు వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో కమిషనర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ముదిరాజ్ సంఘం బీసీ రిజర్వేషన్ బంద్‌కు సంపూర్ణ మద్దతు

గోదావరిఖని, అక్టోబర్ 16 (ఆకాంక్ష): రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో బీసీ సంఘాలు ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బంద్‌కు పెద్దపల్లి జిల్లా తెలంగాణ ముదిరాజ్ సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిడుగు కృష్ణ గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, బీసీ వర్గాలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం లభించాలంటే రిజర్వేషన్ల అమలు తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. బీసీలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి తగిన న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముదిరాజ్ కుల బాంధవులు సహా అన్ని బీసీ వర్గాల ప్రజలు కలిసి, అక్టోబర్ 18న జరగనున్న బంద్‌ను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. ఇది కేవలం బీసీల సమస్య మాత్రమే కాదు, సామాజిక న్యాయానికి సంబంధించిన ఉద్యమం," అని పిడుగు కృష్ణ పిలుపునిచ్చారు.జిల్లాలోని అన్ని మండల ముదిరాజ్ సంఘాల పదాధికారులు, యువత, మహిళా విభాగం ప్రతినిధులు ఈ బంద్‌లో చురుకుగా పాల్గొని తమ ఐక్యతను చాటాలని ఆయన కోరారు. అలాగే, బీసీ రిజర్వేషన్లను తగ్గించే యత్నాలను ఎదుర్కొనేందుకు సమాజం అంతా ఒకే వేదికపై రావాలని సూచించారు.బంద్ విజయవంతం కోసం ముదిరాజ్ సంఘం తరపున మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పిడుగు కృష్ణతో పాటు జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి నల్ల గణేష్, కోశాధికారి ముత్తెల్ల రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు శోభా ముదిరాజ్, యువజన విభాగం నాయకుడు రమేష్ ముదిరాజ్ తదితరులు ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు.

## పట్టపగలే దారి దోపిడీ

### - ఐదున్నర తులాల బంగారం చోరీ
### - పాపన్నపేట మండలంలో ఘటన



పాపన్నపేట(మెదక్), ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో దారుణ దారి దోపిడీ చోటుచేసుకుంది. నాగుసాన్పల్లి గ్రామానికి చెందిన బూసనేల్లి మానెమ్మ అనే మహిళకు చెందిన ఐదున్నర తులాల బంగారం పట్టపగలే చోరీకి గురైంది. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం పాపన్నపేట %-% కొత్తపల్లి రోడ్డుపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... మానెమ్మ తన భర్త కిషన్‌తో కలిసి బంధువుల ఇంటి పండుగకు వెళ్తుండగా, కొత్తపల్లి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు ఎదురయ్యారు. వారు మాయమాటలు చెప్పి మానెమ్మ చేతుల్లోని బంగారు ఆభరణాలను సడలించుకుని ఉడాయించారని పోలీసులు వెల్లడించారు. బాధితురాలు తేరుకొని చూసేసరికి బంగారం అంతా మాయమైపోయింది. వెంటనే కన్నీరు మున్నీరై, కుటుంబ సభ్యుల సాయంతో పాపన్నపేట పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసింది.సుమారు ఆరు లక్షల రూపాయల విలువైన బంగారం చోరీకి గురైందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను టార్గెట్‌చేసి దోపిడీ చేస్తున్న సంఘటనలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై పాపన్నపేట ఎస్.ఐ శ్రీనివాస్ గౌడ్ దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.స్థానికులు, మహిళలు ఈ ఘటనతో భయాందోళనలకు గురవుతున్నారు. బూసనేల్లి మానెమ్మ కన్నీటి మునిగిన పరిస్థితిని చూసి గ్రామస్థులు చలించిపోయారు. "పండుగకు వెళ్తూ ఇంత దురదృష్టం ఎదురవుతుందనుకోలేదు" అంటూ ఆమె కుటుంబ సభ్యులు వేదన వ్యక్తం చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితులను త్వరగా పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# మహిళలకు సౌభాగ్యలక్ష్మి ప్రత్యేక డిపాజిట్ పథకం

## - దీపావళి కానుకగా సహకార బ్యాంకు నూతన ఆఫర్



మంథని, అక్టోబర్ 16 (ఆకాంక్ష) : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళల ఆర్థిక భద్రతను పెంపొందించేందుకు కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (%ఖణజజ%) ప్రత్యేక పథకాన్ని ప్రారంభించింది. "సౌభాగ్యలక్ష్మి ప్రత్యేక డిపాజిట్ పథకం" పేరుతో ప్రారంభించిన ఈ ఆఫర్ ద్వారా మహిళల ఇంటికి సౌభాగ్యం, ఆర్థిక స్థిరత్వం చేకూరుతుందని మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ తెలిపారు. గురువారం మంథని పట్టణంలో ఈ పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. సహకార బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది కలిసి పట్టణంలోని పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు పథకం వివరాలు తెలియజేస్తూ డిపాజిట్లు సేకరించారు. ప్రజల్లో ఆర్థిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ.... సహకార బ్యాంకు ఎల్లప్పుడూ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అనుకూలమైన ఆర్థిక సేవలు అందించడంలో ముందుంటుందని తెలిపారు. దీపావళి సందర్భంగా ప్రారంభించిన ఈ సౌభాగ్యలక్ష్మి డిపాజిట్ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరమవుతుందని పేర్కొన్నారు. అలాగే, సాధారణ ఖాతాదారులకు 8 శాతం వడ్డీ రేటు, సీనియర్ సిటిజెన్లు, మహిళలకు 8.5 శాతం వడ్డీ రేటు కల్పిస్తున్నట్లు వివరించారు. పరిమిత కాలం మాత్రమే ఈ ప్రత్యేక వడ్డీ రేటు అందుబాటులో ఉంటుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిపాజిట్ సేకరణ కార్యక్రమంలో బ్యాంకు డీఈ సందేబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంకు సిబ్బంది అమరేందర్, మహేందర్, మహేశ్వరి, సాయి, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, సంగినవేని నరేష్, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, రాగం అశోక్, మోత్కూరి సాగర్ తదితరులు పాల్గొన్నారు. బ్యాంకు అధికారులు ఈ పథకం ద్వారా గ్రామీణ మహిళల్లో పొదుపు అలవాటును పెంపొందించడమే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దీపావళి ఉత్సవాలు సంతోషంగా జరుపుకునే సమయంలో మహిళలు ఆర్థికంగా బలపడే దిశగా ఈ పథకం దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. సహకార బ్యాంకు సిబ్బంది ప్రకారం, ఈ పథకం ద్వారా మహిళలు తక్కువ మొత్తంతో కూడా ఖాతాలు ప్రారంభించవచ్చు. తక్కువ గడువుతో కూడిన ఈ డిపాజిట్ పథకం భవిష్యత్ ఆర్థిక అవసరాలకు బలమైన పునాదిగా నిలుస్తుందని చెప్పారు. మంథని పట్టణంలోని మహిళలు ఈ పథకంపై మంచి స్పందన వ్యక్తం చేస్తున్నారు. "ఇంటికే వచ్చి వివరాలు చెప్పడం చాలా సంతోషంగా ఉంది. ఈ పథకం ద్వారా మన పొదుపులు సురక్షితంగా ఉండటమే కాకుండా మంచి వడ్డీ కూడా వస్తుంది" అని స్థానిక గృహిణులు తెలిపారు. దీపావళి శుభసమయంలో మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చేపట్టిన ఈ "సౌభాగ్యలక్ష్మి" పథకం గ్రామీణ ప్రాంతాల్లో కూడా చైతన్యాన్ని తీసుకువస్తుందని, మరిన్ని మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# సైబర్ సెక్యూరిటీ, మాదకద్రవ్యాలపై పోలీసుల అవగాహన సదస్సు

## - విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలి... చైతన్య కానిస్టేబుల్






పెద్దపల్లిటౌన్, అక్టోబర్ 16 (ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో ఈరోజు జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ మరియు మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హెడ్ కానిస్టేబుల్ అనంతరెడ్డి, సైబర్ సెక్యూరిటీ మరియు మహిళల భద్రత విభాగానికి చెందిన కానిస్టేబుల్ చైతన్య మేడం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, విద్యార్థులు ముఖ్యంగా ఆన్లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలియని లింకులు, ఏపీకే ఫైళ్లు, లోన్ యాప్స్, హనీ ట్రాప్‌ల వంటి మోసపూరిత ప్రయత్నాలకు లోనవ్వకూడదని విద్యార్థులను హెచ్చరించారు. ఆన్లైన్‌లో ఓటీపీ ఇవ్వడం లేదా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం పెద్ద నేరాలకు దారితీస్తుందని ఆమె తెలిపారు. అలాగే సైబర్ మోసాల బారిన పడిన వారు తక్షణమే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేసి లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇటీవల డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాల గురించి ఆమె విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అనంతరెడ్డి మాట్లాడుతూ, యువతలో మాదకద్రవ్యాల వినియోగం ఒక ప్రమాదకర ధోరణిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు అలాంటి వాటి వైపు మళ్ళకుండా మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుల్ అరుణ్ కుమార్, గాయత్రి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థినీ%-%విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసులు సామాజిక బాధ్యతగా చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం కలిగించిందని నిర్వాహకులు తెలిపారు.

# ఆరు గ్యారంటీల తరహాలోనే 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు

## -18 వ తేది బీసీ సంఘాల రాష్ట్ర బంద్ కు బి.ఆర్.ఎస్ పార్టీ పూర్తి మద్దతూ

## - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




గోదావరిఖని,అక్టోబర్ 16 (ఆకాంక్ష): ఆరు గ్యారంటీల తరహాలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత నాటకాలు ఆడుతోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్రంగా విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ, నాడు అధికారం కోసం బీసీ వాదాన్ని ఎత్తుకున్న కాంగ్రెస్ పార్టీ, నేడు అదే బీసీలను నమ్మించి మోసం చేసిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై 22 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మసి బూసిమారేడు కాయ చేసి చివరకు నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ధి పొందాలని చేసిన కుట్రలు ప్రజల ముందే పటాపంచలయ్యాయని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్టబద్ధత సాధించాల్సిన బాధ్యత సీఎం రేవంత్‌రెడ్డి మీద ఉందని, కానీ ఆయన తెలివిగా ఆ వాగ్దానాన్ని పక్కదోవ పట్టించారని విమర్శించారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు జీవో జారీ చేసి కొత్త నాటకానికి తెరతీశారని, కానీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదన్న సుప్రీంకోర్టు పరిమితి ఉందని, కేంద్రం వద్ద బిల్లు క్లియర్ కాదని తెలుసు కూడా రేవంత్ ప్రభుత్వం బీసీ బిల్లు పేరుతో డ్రామా ఆడిందని చందర్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సవరణ లేకుండా అసెంబ్లీ తీర్మానం ద్వారా కోటా సాధ్యం కాదని న్యాయవేత్తలు, విపక్షాలు హెచ్చరించినా వినకుండా ఎన్నికల నోటిఫికేషన్ దాకా నాటకం ఆడారని ఆయన తెలిపారు. చివరికి కోర్టు ముందు చేతులెత్తేసి బీసీ సమాజాన్ని మోసం చేశారని తీవ్రంగా మండిపడ్డారు. బీసీ సంఘాలు అక్టోబర్ 18న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు కోరుకంటి చందర్ తెలిపారు. బీసీ హక్కుల కోసం జరుగుతున్న ఈ బంద్‌లో పెద్దపల్లి జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ హక్కుల కోసం పోరాటం ఎప్పటికీ ఆగదని, కాంగ్రెస్ మోసపూరిత రాజకీయాలకు బీసీ సమాజం గట్టి బుద్ధి చెబుతుందని అన్నారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ్డు రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, మేడి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై మెదక్ కలెక్టర్‌కి ఎఐఎస్ఎఫ్ వినతి పత్రం



మెదక్. అక్టోబర్ 16(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పరిధిలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ రోజు మెదక్ కలెక్టర్ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్ గారికి ఈ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు పాపయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న నిత్యజీవన సమస్యలను వివరించారు. ఆయన మాట్లాడుతూ... మెదక్ బాలికల జూనియర్ కళాశాలలో వర్షం పడినప్పుడు నీరు చేరి విద్యార్థినులు తరగతులకు హాజరు కావడం కష్టమవుతోంది. కళాశాల ప్రాంగణంలో మోరంను నింపించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది" అని తెలిపారు. అలాగే సాయంత్రం సమయంలో కళాశాల పరిసరాల్లో భద్రతా కారణాల రీత్యా పోలీస్ రెక్కీ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థినుల రక్షణకు ఇది అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మెదక్ బాలుర కళాశాలలో కనీస మరుగుదొడ్లు కూడా లేవని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మూత్రశాలలు నిర్మించాలని ఆయన కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలని, పేద విద్యార్థుల విద్య మధ్యలో నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు కోరారు. ఇంకా చేగుంట గిరిజన స్పోర్ట్స్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఇప్పటివరకు గణితం బోధన ప్రారంభం కాలేదని పాపయ్య పేర్కొన్నారు. వెంటనే గణితం బోధకుడిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యం చూపకుండా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కలెక్టర్ కార్యాలయం హామీ ఇచ్చినట్లు %ూ×ూఖీ% జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూ×ూఖీ% నాయకులు, విద్యార్థులు మరియు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో విద్యార్థుల సమస్యలపై ఆందోళన



పాపన్నపేట,మెదక్,అక్టోబర్ 16(ఆకాంక్ష): మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్‌ను ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య, మండల అధ్యక్షులు పర్వయ్య విద్యార్థులతో ముఖాముఖి చర్చలు జరిపి, వారిని వేధిస్తున్న అనేక సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అవసరమైన సదుపాయాల లోపం, కాస్మోటిక్ మరియు మెస్ చార్జీల చెల్లింపులో జరుగుతున్న ఆలస్యం వంటి అంశాలను వారు ప్రస్తావించారు. విద్యార్థుల నిత్యావసర ఖర్చులకు ఉపయోగపడే కాస్మోటిక్ మరియు మెస్ చార్జీలను సకాలంలో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, చలి కాలం రానున్న దృష్ట్యా విద్యార్థులందరికీ స్వెటర్లు, బ్లాంకెట్లు అందించాలన్నారు. హాస్టల్‌లలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ సదుపాయాలు మెరుగుపరచి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రభుత్వం తగిన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఏఐఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, లేకపోతే విద్యార్థులతో కలిసి తీవ్ర ఆందోళనకు దిగుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్, క్రిష్, గణేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. పాపన్నపేట మండల విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ దంతవైద్యునికి దక్కిన అరుదైన గౌరవం

## -వికలాంగురాలి పూచ్చిపోయిన దంతాల తొలగింపు

## -పలువురి ప్రశంసలు అతని సొంతం.

## -వర్ధన్నపేట డి సి హెచ్ యస్ దంత వైద్యులు భరత్ రెడ్డి

వరంగల్ , వర్ధన్నపేట , అక్టోబర్ 16(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పట్టణ కేంద్రం లో ఏరియా హాస్పిటల్ లో దంత వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి తన వృత్తి రీత్యా పేదలకి కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తూ, పలువురి ప్రశంసలు పొందుగుతున్నారు. గురువారం రోజున ఒక అంగవైకల్యారాలు దంతాలు పూర్తిగా క్షీణించి పోగా ఆమెకి పలు పరీక్షలు నిశ్చిత వైద్యుల సమక్షంలో బి పి,రక్త, మూత్ర తదితర పరీక్షలు చేసిన అనంతరం పగిలిన దంతాలని తొలగించి పట్టణ ప్రజల, నాయకుల,ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ, ఇటువంటి అనుభవజ్ఞులైన డాక్టర్ అందుబాటులో ఉండడం ఏరియా హాస్పిటల్ కి గర్వకారణమని వీరి సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకుని అధిక ఖర్చులని నియంత్రించుకోవాలని తెలిపారు.







# విద్య అంటే కేవలం పుస్తకపఠనం మాత్రమే కాదు,మన ఆలోచన, ఆత్మవిశ్వాసం....ఏజీఎం చైతన్య రావు

## - విద్యార్థుల సక్సెస్‌కు కేరాఫ్ నారాయణ విద్యాసంస్థలు

గోదావరిఖని, అక్టోబర్ 16 (ఆకాంక్ష) : విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి అంకితంగా పనిచేస్తున్న నారాయణ విద్యాసంస్థలు మరోసారి తమ ప్రతిష్టను చాటుకున్నాయి. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో "మాస్టర్ ఒరెంటర్ కాంటెస్ట్" కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జోన్ పరిధిలోని గోదావరిఖని, మంచిర్యాల, కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్ల, జగిత్యాల బ్రాంచీలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు, చామ్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి, సాఫ్ట్ స్కిల్స్ లీడ్ గీత కుమారి హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసి విద్యా ప్రగతికి నాంది పలికారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు, వినోదాత్మక అంశాలతో కార్యక్రమం చక్కగా సాగింది. చిన్నారుల నుంచి సీనియర్ విద్యార్థుల దాకా తమ ప్రతిభను విన్యాసాలతో, నృత్యాలతో, పాఠశాల జీవితాన్ని ప్రతిబింబించే ఆత్మవిశ్వాసంతో కనబరిచారు. ఈ సందర్భంగా ఏజీఎం చైతన్య రావు మాట్లాడుతూ.... విద్య అంటే కేవలం పుస్తకపఠనం మాత్రమే కాదు, మన ఆలోచన, ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యం కూడా సమానంగా ముఖ్యం. నారాయణ సంస్థలు విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని విధాలా కృషి చేస్తున్నాయి" అని తెలిపారు. సాఫ్ట్ స్కిల్స్ లీడ్ గీత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు మాట్లాడే తీరు, ఆలోచనా శక్తి, సమాజంలో తమ స్థానాన్ని ఏర్పరుచుకునే దిశగా ఇలాంటి పోటీలు ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. చామ్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే ఈ కాంటెస్ట్ ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థుల మధ్య జరిగిన పోటాపోటీ ప్రదర్శనలు తల్లిదండ్రులను ఉత్సాహపరిచాయి. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉన్నదని వేదికపై ప్రసంగించిన అతిథులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్య రావుతో పాటు ఆర్.ఐ. సత్యం రావు, ఆరు బ్రాంచీల ప్రిన్సిపాళ్లు రజని, భాస్కర్ రెడ్డి, స్రవంతి, రమ్య, క్రాంతి పాల్, శాంతి కిరణ్, వైస్ ప్రిన్సిపాళ్లు, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్లు, బోధన సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నారాయణ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మాస్టర్ ఒరెంటర్ కాంటెస్ట్ విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచింది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం విశేష స్పందన పొందింది.

# పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 24 గంటల అధునాతన వైద్య సేవలు

## - ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించడంలో గణనీయమైన మార్పులు - 50 పడకల నుండి 100 పడకలకు పెంపు - ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలి - ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి ప్రక్రియ ఆడబిడ్డలకు పుట్టినిల్లుగా మారింది - పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి,అక్టోబర్16(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన అనంతరం ఆసుపత్రిలో వైద్యశాఖ అధికారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో వాడే బెడ్ షీట్ ల వినియోగాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని చెప్పారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. సెప్టెంబర్ మాసంలో 250 మంది గర్భిణి స్త్రీలకు ప్రసూతి సేవలు అందించడం జరిగిందని అలాగే గతంలో కంటే ఆసుపత్రిలో 26,730 ఓ.పి సేవలు అందించారని, 123 మంది గర్భిణి స్త్రీలకు టిఫా అనే స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేశారని, గత మాసంలో 316 మందికి ఆరోగ్య శ్రీ సేవలు అందించి వారందరికి ప్రైవేటుకు ధీటుగా వైద్యసేవలు అందించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద మొత్తంలో ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించు కోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సహకారంతో ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ఆసుపత్రి మరియు మాత శిశు ఆసుపత్రి, పెద్దపల్లిలో అందించే సేవలను ఉపయోగించుకోవడం ద్వారా పెద్దపల్లి ప్రాంతంలోని సాధారణ ప్రజలకు సమిష్టిగా నెలకు సుమారు ?7,04,10,000/- కోట్ల రూపాయలు ఆదా చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే గత సంవత్సరంతో పోలిస్తే డెలివరీ కేసులు గణనీయమైన పెరుగుదల ఉంది. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తాము, అలాగే 20 కోట్ల ఎక్విప్మెంట్ ఆర్డర్ పెడుతున్నాం. ఇందులో వెంటిలేటర్లు, %వీ=×, జు% లాంటివి అందుబాటులో తెస్తాము. మరికొంత మంది రెగ్యులర్ డాక్టర్లను తెప్పిస్తున్నాం, మోకాళ్ళ మార్పిడి సర్జరీ చేయిస్తాము. ఏ ఒక్క పేషెంట్ కూడా అసంతృప్తితో ఇంటికి పోకూడదు. ఎలాంటి సమస్య ఉన్న సూపరింటెండెంట్ గారు అందుబాటులో ఉంటారు, ఆయనకు చెప్పండి మీ ప్రాబ్లం సాల్వ్ చేస్తారు. జవాబుదారీ తనంతో మేము మా సిబ్బంది పని చేస్తారు, ఇప్పటికే పక్క జిల్లా ప్రజలు మన హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అనంతరం కొత్తగా నిర్మితం అవుతున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారులు,డాక్టర్స్ మరియు మార్కెట్ చైర్మన్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్‌టీ సంస్కరణలతో సుస్థిర ఆర్థిక ప్రగతి

ఎన్‌టీఆర్ జిల్లా, (ఆకాంక్ష న్యూస్): జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా 99 శాతం వస్తువులు, సేవలు పన్ను రహితం కావడం లేదా సున్నా శాతం, 5 శాతం, లేదా 18 శాతం జీఎస్‌టీ పరిధిలోకి వచ్చాయని.. ఈ సంస్కరణలు సుస్థిర ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సూపర్ జీఎస్‌టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం, ది కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన ఆటోలు, సరుకుల రవాణా వంటి వివిధ పనులకు ఉపయోగించే చిన్న వాహనాల ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ తదితరులతో కలిసి జెండాఊపిప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జీఎస్‌టీ 2.0 సంస్కరణలు తోడ్పడతాయనిరవాణా, ఆతిథ్య రంగాల్లో మరింత అభివృద్ధికి వీలవుతుందన్నారు. ప్రయాణికుల రవాణా వాహనాలు, వస్తువుల రవాణా వాహనాలకు28శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందని వివరించారు. సూపర్ జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు దాదాపు రూ.8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు రూ. 300 కోట్లు, ప్రతికుటుంబానికి నెలకు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేల వరకు ఆదా అవుతుందని వివరించారు.

# పేకాట స్థావరం పై పోత్కపల్లి పోలీసుల దాడి

## - ఐదుగురు అదుపులోకి తీసుకున్న పోలీసులు




ఓదెల,అక్టోబర్ 16 (ఆకాంక్ష): పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొలనూరు గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు సడన్ దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం సాయంత్రం కొలనూరు గ్రామ శివారు ప్రాంతానికి చేరుకుని రైడ్ నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.3,050 నగదు మరియు పేక పత్తాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ... గ్రామాల్లో పేకాట, కోడి పందాలు, ఆన్లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. ఎవరైనా ఇలాంటి చర్యల్లో పాల్గొన్నా లేదా నిర్వహిస్తున్నా కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. అలాగే, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వారంతా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. "పోత్కపల్లి పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656514కు సమాచారం అందించవచ్చు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి" అని ఎస్సై తెలిపారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పోత్కపల్లి పోలీసులు పేకాటలో పాల్గొన్న ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు పోలీసులు చేపట్టిన ఈ చర్యకు మద్దతు తెలుపుతూ, గ్రామాలలో ఇలాంటి పేకాట స్థావరాలు, కోడి పందాలు పూర్తిగా అరికట్టాలని కోరారు. పోలీసుల ఈ చర్యతో కొలనూరు గ్రామ పరిసర ప్రాంతాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు గట్టి చెక్ పడినట్లైంది.


# నల్గొండలో ఫైర్ ఆఫీసులో దీపావళికి ముందే పేలిన "లంచపు టపాసులు"

## - ఎనిమిది వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఫైర్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి



నల్గొండ,అక్టోబర్ 16(ఆకాంక్ష) : దీపావళి పండుగ రాకముందే నల్గొండలోని ఫైర్ ఆఫీసులో లంచపు టపాసులు పేలాయి. ఫైర్ డిపార్ట్మెంట్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న సత్యనారాయణ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల బారినపడ్డారు. వివరాల్లోకి వెళ్తే...నల్గొండ జిల్లా కేంద్రంలో ఫైర్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో సత్యనారాయణ రెడ్డి పేరుతో కొంతమంది వ్యాపారుల నుంచి పలు సందర్భాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని ఏసీబీ అధికారులకు సమాచారం అందింది. దాంతో ఏసీబీ అధికారులు సన్నాహాలు చేసుకుని గురువారం ఉదయం సోదాలు చేపట్టారు. దీపావళి సందర్భంగా పట్టణంలో క్రాకర్స్ షాపులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు తీసుకోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఒక షాపు నిర్వాహకుడి నుండి అనుమతి పత్రాల నిమిత్తం రూ.8 వేల లంచం కోరిన సత్యనారాయణ రెడ్డి, నిర్ణీత సమయానికి ఆ మొత్తాన్ని స్వీకరించే క్రమంలో ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఆ సమయంలో ఏసీబీ అధికారులు అతని చేతులు, చొక్కా జేబులు, టేబుల్ పై లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఫైర్ ఆఫీసులో అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయన్న వార్తతో స్థానిక ప్రజల్లో సంచలనం రేగింది. ప్రజల భద్రత కోసం పనిచేయాల్సిన ఫైర్ విభాగంలోనే అవినీతి మంటలు చెలరేగడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఏసీబీ అధికారులు ఘటనపై పూర్తి విచారణ ప్రారంభించారు. సత్యనారాయణ రెడ్డిని అదుపులోకి తీసుకుని నల్గొండ ఏసీబీ కార్యాలయానికి తరలించారు. లంచం తీసుకున్న సాక్ష్యాలు బలంగా లభించడంతో అతనిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. దీనిపై ఏసీబీ వర్గాలు మాట్లాడుతూ...సాధారణ ప్రజల నుండి డబ్బులు వసూలు చేసే అధికారులపై ఎవరైనా సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. మరోవైపు జిల్లా ప్రజలు ఈ ఘటనపై "దీపావళి ముందు లంచపు బాణాసంచా పేలింది" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఘటనతో ఫైర్ డిపార్ట్మెంట్ ప్రతిష్టకు పెద్ద దెబ్బ తగిలింది. అధికార వర్గాలు సత్యనారాయణ రెడ్డిని సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం లో కడియం కామెంట్స్



జనగాం, అక్టోబర్ 16 (ఆకాంక్ష న్యూస్): దేశవ్యాప్తపంగా వరి ధాన్యం దిగుబడి పెరగడంతో...ధర తగ్గుతుంది. అపరాలు పండించడంలో రైతులు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వ కొనుగోళ్లు ఎత్తేస్తే...15 వందలకు కూడా ఎవరు కొనరు. దేశంలో ఎక్కడ ఏ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ప్రభుత్వం నష్టాన్ని భరిస్తూ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తుంది. రైతులు పండించిన ఏ రకమైన వరి పంట నైనా మిల్లర్లు కొనుగోలు చేయాలి. ధనవంతుల పక్షాన, మిల్లర్ల పక్షాన నేను నిలబడు...రైతుల పక్షాన ఉంటాను. అలాంటి మిల్లర్లు ఉంటే వారి లైసెన్స్ రద్దు చేయాలని అధికారులకు ఆదేశం. రైతులను ఇబ్బంది పెడితే... ఉపేక్షించేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి. కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్యం అమ్మితే...బోనస్ డబ్బులు కూడా ఒక్కసారే జమ అవుతాయి.

# గుర్తింపు సంఘం నిశ్శబ్దానికి కారణమేంటి....?

## - ఎందుకు మెడికల్ బోర్డులు నిలిచిపోయాయి...?
## - అధికారికంగా ఎవరైనా సమాధానం చెబుతారా...?
## - నమ్మి గెలిపించిన కార్మికులకు ఏం సమాధానం ఇస్తారు...?

గోదావరిఖని (ఆకాంక్ష) : సింగరేణి కోల్ కంపెనీ లిమిటెడ్‌లో కార్మికుల ఆరోగ్య పరీక్షలు, సేవారిత్యాగ నిర్ణయాలకు కీలకమైన మెడికల్ బోర్డులు కొన్ని నెలలుగా నిలిచిపోయాయి. ఒకప్పుడు నెలకు ఒకసారి నిరంతరంగా జరిగే బోర్డు సమావేశాలు ఇప్పుడు పూర్తిగా నిలిచిపోవడంతో కార్మికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.చూస్తూ ఊరుకోదు సరే%ా%అంటూ సింగరేణి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ బోర్డు నిలిచిపోవడం వల్ల అనేక మంది అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులు, రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్నవారు, లేదా సేవారహితులుగా గుర్తింపునకు ఎదురుచూస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ప్రతి ఏరియాలో నెలకు కనీసం ఒకసారి జరగాల్సిన మెడికల్ బోర్డులు ఇప్పుడు ఎందుకు జరగడం లేదు అన్నదే పెద్ద ప్రశ్నగా మారుతుంది. ఉన్నతాధికారుల స్థాయిలో ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయా లేక బడ్జెట్, సిబ్బంది కొరత కారణమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు సింగరేణి ఉద్యోగులు ఇది ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారు అని ఆరోపిస్తున్నారు. ఇక గుర్తింపు సంఘం విషయానికి వస్తే, కార్మికులు నమ్మి గెలిపించిన ఆ సంఘం ఇప్పటి వరకు ఏమీ మాట్లాడకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీసింది.ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారు, ఇప్పుడు మాత్రం మాట మార్చుతున్నారు. మెడికల్ బోర్డులు ఎప్పుడు జరుగుతాయో మాకు తెలియడం లేదు అని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. గుర్తింపు సంఘం నాయకత్వం ఈ అంశంపై ఎప్పటి నుంచో నిశ్శబ్దం వహిస్తోంది. కార్మికుల సమస్యలపై గళమెత్తాల్సిన వారు నేటి పరిస్థితుల్లో మౌనాన్ని ఎంచుకున్నారు. నమ్మి గెలిపించిన వారికి ఇది సమాధానమా?" అని ఓ సీనియర్ కార్మికుడు ప్రశ్నించాడు. మెడికల్ బోర్డులు మళ్లీ ఎప్పుడు ప్రారంభమవుతాయన్న అంశంపై కంపెనీ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. దీంతో ఉద్యోగుల్లో గందరగోళం నెలకొంది. మెడికల్ బోర్డు లేకపోవడం వల్ల అనారోగ్య





కార్మికులు రిటైర్మెంట్ ప్రయోజనాలు పొందడంలో జాప్యం ఎదుర్కొంటున్నారు. కొందరికి పెన్షన్, గ్రాట్యుటీ లాంటి అంశాలు కూడా ఆగిపోయాయని పలువురు కార్మికులు తెలిపారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన యువ కార్మికులు కూడా ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు మెడికల్ బోర్డు జరగకపోతే రేపు ప్రమోషన్లు, సర్వీస్ సంబంధిత అంశాలపై కూడా ఇదే విధంగా ఆలస్యం జరుగుతుందేమో?" అన్న అనుమానం వ్యక్తమవుతోంది. రానున్న రోజుల్లో మెడికల్ బోర్డులు తిరిగి ప్రారంభమవుతాయా లేదా ఈ విధంగానే నిలిచిపోతాయా అన్న ప్రశ్నలకు ఇప్పటి వరకు ఎటువంటి సమాధానం లభించలేదు. గుర్తింపు సంఘం తరఫున ఎవరు మాట్లాడతారు ఎప్పుడు క్లారిటీ ఇస్తారు అనే అనేక సందేహాలు సింగరేణి కార్మికుల్లో వ్యాపించాయి. ఎందుకు మెడికల్ బోర్డులు నిలిచిపోయాయి ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారు అధికారికంగా ఎవరైనా సమాధానం చెబుతారా గుర్తింపు సంఘం నిశ్శబ్దానికి కారణమేంటి నమ్మి గెలిపించిన కార్మికులకు ఏం సమాధానం ఇస్తారు ఇవి కేవలం ప్రశ్నలే కాకుండా వేలాది సింగరేణి కార్మికుల మనసులో కదిలే ఆవేదనలుగా మారాయి. సింగరేణి చరిత్రలో కార్మికుల సంక్షేమం ఎప్పుడూ ప్రధానాంశం. కానీ తాజా మెడికల్ బోర్డుల నిలిపివేతతో ఆ నమ్మకం బలహీనమవుతోంది. అధికార యంత్రాంగం, గుర్తింపు సంఘం ఇద్దరూ నిశ్శబ్దం వహిస్తే, కార్మికులు తమ బాధను ఎవరికీ చెప్పాలి రాబోయే రోజుల్లో కంపెనీ యాజమాన్యం, గుర్తింపు సంఘం ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే సింగరేణి పరిధిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగే అవకాశం ఉన్నదని కార్మిక వర్గాలు హెచ్చరిస్తున్నాయి. సింగరేణిలో మెడికల్ బోర్డుల నిలిపివేత కేవలం పరిపాలనా సమస్య కాదు వేలాది కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి.

# జబ్బు దాచిందని భార్యను హత్య చేసిన డాక్టర్



బెంగళూరు, అక్టోబర్ 16 (ఆకాంక్ష న్యూస్): భార్యకు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్న విషయాన్ని దాచి పెళ్లి చేసినందుకు ఆగ్రహంతో రగిలిపోయిన ఓ వైద్యుడు ఆమెకు అధిక మోతాదులో మత్తు ఇంజెక్షన్ ఇచ్చి హత్య చేసిన దారుణ ఘటన బెంగళూరులో వెలుగు చూసింది. విక్టోరియా ఆసుపత్రిలో డెర్మటాలజిస్ట్ అయిన డాక్టర్ కృతికా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ మహేంద్రరెడ్డిలకు 2024 మే 26న వివాహం జరిగింది. కృతికకు అజీర్ణం, లోషుగర్, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు ఉన్నా పెళ్లి సమయంలో వరుడి వద్ద ఈ విషయం దాచి పెట్టారు. పెళ్లైన కొద్ది రోజులకే ఈ విషయాన్ని గుర్తించిన మహేంద్రరెడ్డి భార్యతో కలిసి అత్తగారింటికి వెళ్లిపోయి చికిత్స పేరుతో ఆమెకు అనస్తీషియా డోసులు ఇస్తూ వచ్చాడు. ఈ ఏడాది ఏప్రిల్ 23న కృతిక హఠాత్తుగా మరణించారు. మొదట అనారోగ్య సమస్యలతో మరణించినట్లు భావించినా పోస్ట్ మార్టం, ఫోరెన్సిక్ ల్యాబ్ పరీక్షల్లో ఆమె శరీరంలో అనస్తీషియా అధిక మోతాదులో ఉన్నట్లు తేలింది. దీంతో పోలీసులు బుధవారం మహేంద్రరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.

# మంత్రి పదవి నుంచి కొండా సురేఖకు ఉద్వాసన?



వరంగల్, అక్టోబర్ 16(ఆకాంక్ష న్యూస్): మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడానికి ప్రభుత్వం లాంఛనాలు పూర్తి చేస్తోంది. దీనికి సంబంధించిన ముందస్తు సంకేతాలు అన్నీ కనిపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారులెవరూ కొండా సురేఖకు రిపోర్టు చేయవద్దని.. ఆమె అధీనం వల్ల ఉన్న ఫైల్స్ అన్నీ స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అదే సమయంలో మంత్రులకు ప్రోటోకాల్ ప్రకారం ఇచ్చే భద్రతను కూడా తొలగించారు. వరంగల్ తో పాటు హైదరాబాద్ లో కూడా కొండా సురేఖ ఇళ్ల వద్ద భద్రతను తొలగించారు. మంత్రివర్గం నుంచి ఆమెను తప్పిస్తున్నట్లుగా సమాచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ కార్యాలయానికి పంపించారని తెలుస్తోంది. కొండా సురేఖ వ్యవహారం హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి.. ఆమెను మంత్రి వర్గం నుంచి తప్పించేందుకు అనుమతి తీసుకున్నారు ఇప్పటికే ఆమె విషయంలో ఎన్నో ఆరోపణలు, ఫిర్యాదులు హైకమాండ్ వద్ద ఉన్నాయి. పార్టీ నేతలతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు కూడా ఫిర్యాదు చేశారని చెబుతున్నారు. ఆమె ఎన్ని వివాదాల్లో ఇరుక్కున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంత కాలం చూసి చూడనట్లుగానే ఉన్నారు. కానీ ఇప్పుడు ఆమె నేరుగా రేవంత్ రెడ్డినే టార్గెట్ చేస్తున్నారు. పారిశ్రామికవేత్తని తుపాకీపెట్టి బెదిరించడమే కాదు.. రేవంత్ రెడ్డిపైనే ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. వారిని ఉపేక్షించడం వల్ల ఇప్పటికే పూర్తి స్థాయిలో నష్టం జరిగిందని.. ఇక సహిస్తే.. మొత్తం నాశనం చేస్తారని అనుకుంటున్నారు . ఆమె రాజీనామా చేసే అవకాశం లేదు కాబట్టి.. గవర్నర్ ద్వారా బర్తరఫ్ చేయించాలని డిసైడయ్యారు.

# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు






పెద్దపల్లి,అక్టోబర్-16(ఆకాంక్ష) : పాడి రైతులు, పశువుల కాపర్లు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ మండల పశు సంక్షేమ విశేషాల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రభుత్వం తరఫున పశు సంక్షేమం పాడి రైతులకు అమలు చేస్తున్న కృత్రిమ గర్భధారణ సేవలు, గొర్రెల కాపరులకు అందుతున్న టీకాలు, నట్టల నివారణ చర్యల గురించి వివరించారు. మెగా క్యాంప్ నందు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం, చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, వాటి నివారణ, పశువుల ఆరోగ్య సమస్యలు, నివారణ, నట్టల నివారణ చేపట్టడం జరుగుతుందని అవసరమైన పశువుల కాపరులు, పాడి రైతులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.నేడు నిట్టూరు గ్రామంలో 29 దూడలకు నట్టల మందు, 38 పాడి పశువులకు చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, అన్ని పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్, అసిస్టెంట్ సంచాలకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వేణుగోపాల రావు, తెలంగాణ పశువు గణన అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి, వెటర్నరీ సర్జన్ లు డాక్టర్ అఖిల్ రాజు ,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ సురేష్ ,డాక్టర్ రవి, వెటర్నరీ అసిస్టెంట్లు, పెద్దపల్లి మండల గోపాల మిత్రులు చంద్రయ్య, శ్రీనివాస్ రవీందర్ ,మనోహర్ ,లక్ష్మణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య బోధనను పర్యవేక్షించిన ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వరరావు







ములుగు జిల్లా ,వాజేడు అక్టోబర్ 16(ఆకాంక్ష న్యూస్): వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర రావు ఎంపిపియస్ వాజేడు పాఠశాలకు ప్రార్ధన సమయంలో హాజరయ్యారు. అనంతరం ఎంపీపీయస్ మురుమూరు కాలనీ,ఎంపీపీయస్ మురుమూరు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధనను పర్యవేక్షించి ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు కూడా టిఎల్ఎంలు ఉపయోగించాలని విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యం పెంపొందించాలని ప్రతి ఉపాధ్యాయుడు కూడా వర్క్ పుస్తకాలను అనుసరించి పిల్లల్లో నైపుణ్యాలను పెంపొందించాలని చెప్పడం జరిగింది.ప్రతి ఉపాధ్యాయుడు కూడా టీచింగ్ డైరీ రాయాలని విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది.అనంతరం ఎంపీపీయస్ బిజినేపల్లి, ఎంపిపియస్ ప్రగల్లపల్లిని సందర్శించి విద్యార్థుల యొక్క నైపుణ్యాలను బోధన ద్వారా పెంపొందించాలని ఎంఈఓ టి వెంకటేశ్వరరావు సూచనలు ఇచ్చారు.వాజేడు మండలంలో ఉపాధ్యాయుల యొక్క ఎఫ్ఆర్ఎస్ నందు 100 శాతం నమోదవడం జరిగింది.పిల్లలు యొక్క ఎఫ్ ఆర్ ఎస్ నందు 73.59 శాతం హాజరు అవ్వడం జరిగింది.

# అక్రమంగా తరలిస్తున్న 14 ఇసుక ట్రాక్టర్లు సీజ్

జనగామ జిల్లా, అక్టోబర్ 16 (ఆకాంక్ష న్యూస్):జనగామ మండలం వడ్లకొండ,యశ్వంతపూర్ ప్రాంతాల్లో బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న 14 ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు.యశ్వంతపూర్ వడ్లకొండ శివారులోని వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు శ్రీ సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై రాజన్ బాబు,సాంబ రెడ్డి,సిబ్బంది ఈ చర్యలు చేపట్టారు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని డ్రైవర్ యజమానులపై కేసు నమోదు చేశారు

# ఆరోగ్యం



## ఈ గింజలు తింటే జుట్టు రాలడం తగ్గిపోతుంది, ఎంత గుంజినా ఒక్క వెంట్రుక కూడా ఊడదు!

కాలుష్యం, మారుతున్న జీవన విధానం కారణంగా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా ఎదుర్కొంటున్న సమస్య జుట్టు రాలడం. ఈ సమస్య కారణంగా చాలా మంది తీవ్రంగా బాధపడుతుంటారు. వాటిని నివారించుకోవడానికి రకరకాల ప్రొడక్ట్స్ వినియోగిస్తుంటారు. అయినా వారు ఫలితాలు పొందలేకపోతారు. అలాంటి వారు అవిసె గింజలను వినియోగించడం వలన అనేక మంచి ఫలితాలను పొందవచ్చు. వీటి వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**అవిసె గింజల వలన ఉపయోగాలు**

అవిసె గింజలు చిన్నవిగా ఉండి, ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, లిగ్నన్స్, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ వంటి మూలకాలు పుష్కలంగా ఉన్నాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తపోటును తగ్గించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, గుండె జబ్బుల రిస్కును తగ్గించడంలో సహాయపడతాయి.

జీర్ణక్రియ కోసం అవిసె గింజల్లోని అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. అలాగే, అవిసె గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి, దీనివల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకీ ఇవి లాభదాయకంగా ఉంటాయి.

క్యాన్సర్ కోసం లిగ్నన్స్ అవిసె గింజల్లో ఉన్న మరో ముఖ్యమైన పోషకం, ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అరికట్టే లక్షణాలను కలిగి ఉంటుంది. అవిసె గింజలు రొమ్ము, ప్రోస్టేట్ మరియు పెద్దప్రేగు క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అదేవిధంగా, ఫైబర్ కడుపుని నింపుతూ, అధిక ఆహారాన్ని తీసుకోవడం నివారించి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ కోసం లిగ్నన్స్ అవిసె గింజల్లో ఉన్న మరో ముఖ్యమైన పోషకం, ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అరికట్టే లక్షణాలను కలిగి ఉంటుంది. అవిసె గింజలు రొమ్ము, ప్రోస్టేట్ మరియు పెద్దప్రేగు క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అదేవిధంగా, ఫైబర్ కడుపుని నింపుతూ, అధిక ఆహారాన్ని తీసుకోవడం నివారించి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**జుట్టు ఆరోగ్యం కోసం**

అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని తేమగా ఉంచి చర్మ సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. అవిసె గింజల్ని రెగ్యులర్‌గా తీసుకోవడం మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది.రుతుక్రమ సమస్యలు,మెనోపాజ్ లక్షణాలను తగ్గించడంలో కూడా ఇవి ప్రయోజనకరమైనవి.అవిసెగింజల్లోని ఒమేగా-3ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలోని ఇంఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి,అలాగే జుట్టు ఆరోగ్యంగా, బలంగా మారడంలో కూడా ఇవి కృషి చేస్తాయి.

## కర్ణాటక స్పెషల్ తెల్ల పులిహోరా..

**ప్రతి ఇంట్లో ఎదో ఒకరోజు అన్నం మిగిలిపోతూ ఉంటుంది. ఇలా అన్నం మిగిలిపోయినప్పుడు పడేయడం కంటే ఆ అన్నంతో వేరే విధంగా వేరే ఏదైనా వంట చేసుకుంటే చాలా బాగుంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో మిగిలిపోయిన అన్నంతో పులిహోర లేదా ఎగ్ రైస్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఈసారి ఈ కర్ణాటక స్పెషల్ తెల్ల పులిహోర ట్రై చేసి చూడండి. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. అలాగే క్షణాల్లోనే సిద్ధమైపోతుంది. ఈ తెల్ల పులిహోరను ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**






రెండు కప్పుల అన్నం గుప్పెడు జీడిపప్పు ఒక ఉల్లిపాయ రెండు ఎండుమిర్చి మూడు పచ్చిమిర్చి రెండు స్పూన్ మెంతి ఆకుల తురుము ఒక స్పూన్ నిమ్మరసం అరకప్పు కొబ్బరి తురుము గుప్పెడు వేరు శెనగ పలుకులు రుచికి సరిపడా ఉప్పు అయిదు మిరియాలు ఒక స్పూన్ మినపప్పు ఒక స్పూన్ పచ్చి శనగ పప్పు ఒక స్పూన్ జీలకర్ర ఒక స్పూన్ ఆవాలు రెండు స్పూన్ల నూనె తెల్ల పులిహోర తయారీ విధానం ముందుగా వండుకున్న అన్నం లేదా, మిగిలిపోయిన అన్నాన్ని పొడి పొడిగా వచ్చే విధంగా చేసుకొని ఆరబెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో నూనె పోసుకోవాలి. అందులోనే గుప్పెడు జీడిపప్పు, వేరుశనగ పలుకులు వేసుకొని రంగు మారేంత వరకు వేయించుకోని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు అదే నూనెలో ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, పచ్చిమిర్చి, శెనగపప్పు వేసుకొని వేయించుకోవాలి. మాడిపోకుండా మీడియం మంట మీదనే వీటిని వేయించుకోవాల్సి ఉంటుంది. మంట ఎక్కువైతే కచ్చితంగా మాడిపోతుంది. ఆ తరువాత అందులోనే ఉల్లిపాయ ముక్కలు కూడా వేసుకోవాలి. అలాగే కొంచెం ఉప్పు కూడా వేసుకుంటే ఉల్లిపాయలు త్వరగా మగ్గిపోతాయి. అలాగే అందులోనే తరిగిన మెంతి కూరను వేసుకొని రెండు నిమిషాల పాటు బాగా మెత్తగా అయ్యే విధంగా వేయించుకోవాలి. ఇప్పుడు సన్నగా తరిగిన కొబ్బరిని కూడా అందులో వేసుకొని బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ముందుగా విడదీసుకొని పక్కనపెట్టుకున్న అన్నాన్ని అందులో వేసుకోవాలి. ఒక నిమ్మకాయను కోసి అందులో రసం పిండుకోవాలి. ఇప్పుడు పులిహోర కలిపినట్లు వాటినంతా బాగా కలుపుకోవాలి.

## కాకరకాయ కొత్తిమీర కారం



**కాకరకాయ పేరు ఎత్తగానే చాలామంది ముఖం పక్కకు తిప్పేస్తారు. కాకరకాయ చేదుగా ఉంటదని దీని జోలికి పోరు. అయితే సరైన పద్ధతిలో చేస్తే కాకరకాయని మించిన టేస్ట్ మరి దేనికి రాదు. కాకరకాయ కొత్తిమీరతో చేసే కారం వేడి వేడి అన్నంలో తింటి ఇంక అద్భుతంగా ఉంటుంది. కాకరకాయ కొత్తిమీర కారం చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. కాకరకాయ కొత్తిమీర కారం చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.**

కాకరకాయ కొత్తిమీర కారం తయారీకి కావాల్సిన పదార్థాలు - 500 గ్రాముల కాకరకాయలు -1/4 కప్పు ఆయిల్ -2 టేబుల్ స్పూన్ల పల్లీలు -అర టీ స్పూన్ ఆవాలు -అర టీస్పూన్ జీలకర్ర -ఉసిరికాయ సైజ్ చింతపండు -కొంచెం బెల్లం -ఇంచు అల్లం -5 పచ్చిమిరపకాయలు -100 గ్రాముల కొత్తిమీర -ఉప్పు -పసుపు -1 ఉల్లిపాయ.

కాకరకాయ కొత్తిమీర కారం తయారీ విధానం -అరకేజీ కాకరకాయలను చెక్కు తీసి లోపల గింజలను కూడా తీసేసి మీకు నచ్చిన షేపులో చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి.

-కట్ చేసిన ముక్కల్లో ఉప్పు,పసుపు వేసి అరగంట సేపు ఊరనివ్వాలి. -తర్వాత ముక్కలను చేతుల్లోకి తీసుకొని పిండి వాటిని ఓ బౌల్ లో వేసుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి కొంచెం ఆయిల్ పోసి అందులో పల్లీలు వేసి వేయించి పక్కన పెట్టుకోండి. అదే నూనెలో ఆవాలు,జీలకర్ర వేసి చిట్లనివ్వాలి. -అందులో పసరు పిండిన కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ చీలికలు వేసి నిదానంగా వేగనివ్వాలి. -ఇప్పుడు మిక్సీ గిన్నెలో కాడలతో సహా కొత్తిమీర,చింతపండు, పచ్చిమిరపకాయలు, అల్లం వేసి గ్రైండ్ చేయాలి. తర్వాత అందులో వేయించిన పల్లీలు, కొంచెం నీళ్లు వేసి ఇంకోసారి గ్రైండ్ చేసుకోవాలి. బరకగా చేసుకోండి. -తర్వాత వేగిన కాకరకాయ ముక్కల్లో మిక్సీలో చేసుకున్న మిశ్రమాన్ని,కొంచెం బెల్లం వేసి బాగా కలపండి. మూతపెట్టి నాలుగు నిమిషాలు వేగనివవ్వాలి. అంతే కాకరకాయ కొత్తిమీర కారం రెడీ.

## ఒక కప్పు ఈ గంజి తాగితే.. ఒక్క నెలలోనే ఊహించని ఫలితాలు పొందుతారు!

**మీరు లావుగా ఉన్నారా? బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా? బరువు తగ్గాలంటే ముందుగా ఆహారంపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే మనం ఎలాంటి ఆహరం తింటామో అదే మన బరువును నిర్ణయిస్తుంది. ఒకవేళ మీరు మంచి ఆహారాన్ని, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని సరైన సమయంలో తింటే మీ బరువులో కచ్చితంగా మార్పు కనిపిస్తుంది. ఒకవేళ మీరు త్వరగా బరువు తగ్గాలని అనుకుంటే మిల్లెట్స్ ఫుడ్స్ ఎంతగానో మీకు సహాయపడుతుంది. అందులో ఒకటే గుర్రపు ముల్లంగితో చేసే గంజి. ఇది తాగితే బరువు తగ్గడంతో పాటు వ్యాధులన్నీ దూరమైపోతాయి. దీనిని ఎలా చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.**



గుర్రపు ముల్లంగి గంజి తయారీకి కావాల్సిన పదార్థాలు గుర్రపుముల్లంగి బియ్యం - ముప్పావు కప్పు, పచ్చి శెనగ పప్పు - 1 కప్పు, వెల్లుల్లి - 5, లవంగాలు, మెంతులు - 1/2, ఉప్పు - రుచికి సరిపడా నీరు - అవసరమైనంత, కొబ్బరి తురుము - 1 పిడికెడు గుర్రపు ముల్లంగి గంజి తయారీ విధానం, ముందుగా పచ్చి శనగలను రాత్రి పడుకునే ముందు నీళ్లలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం గుర్రపుముల్లంగి బియ్యాన్ని తీసుకుని 4 సార్లు శుభ్రంగా కడుక్కొని ఓ కుక్కర్‌లో తీసుకోవాలి. కడిగిన గుర్రపుముల్లంగి బియ్యంలో నానబెట్టిన పచ్చి పప్పు వేయాలి. తర్వాత వెల్లుల్లి రెబ్బలు, మెంతి గింజలు వేయాలి. తర్వాత అందులో బియ్యం, పప్పు మునిగినంత మేరకు 5 కప్పుల నీళ్లు పోయాలి. తర్వాత రుచికి సరిపడా ఉప్పు వేసి స్టవ్ మీద కుక్కర్ పెట్టాలి. తర్వాత కుక్కర్‌ను మూతపెట్టి 7-విజిల్స్ వచ్చే వరకు అలానే ఉంచాలి. తద్వారా బియ్యం మరియు పప్పు పూర్తిగా కలపాలి. 7 విజిల్స్ పూర్తగానే కుక్కర్ మూత తీసి.. గంజిని బాగా కలపాలి గంజి చాలా చిక్కగా ఉంటే, అవసరమైనంత నీరు పోసి మళ్ళీ కలపాలి. చివరగా తురిమిన కొబ్బరిని చిలకరిస్తే రుచికరమైన గుర్రపుముల్లంగి గంజి రెడీ.

## సాంబార్ ఉప్మా



హాస్టల్‌లలో తినో, లేదా ఇంట్లో అమ్మ ఎక్కువగా ఉప్మా చేయడం వల్లనో తెలియదు కానీ ఉప్మా అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దానిని తినాలంటేనే కొందరు తమ మొహం తిప్పేసుకుంటారు. అంతలా బోర్ కొట్టేస్తుంటుంది కొందరికి. అలా ఉప్మా అంటే చిరాకు పడే వారికి ఈసారి కొత్తగా ఇలా సాంబార్ ఉప్మా చేసి పెట్టండి. దీనిని ఉదయం టిఫిన్ మాదిరిగా అయినా లేదా మధ్యాహ్నం లంచ్ మాదిరిగా అయినా చేసుకొని తినేయొచ్చు. అయితే ఈ సాంబార్ ఉప్మా ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. సాంబార్ ఉప్మా తయారు చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు ఉప్మా రవ్వ సాంబార్ ఉల్లిపాయలు కారం కొత్తిమీర నెయ్యి ఉప్పు నీళ్లు సాంబార్ ఉపమా తయారు చేసుకునే విధానం ఈ సాంబార్ ఉప్మాను తయారు చేసుకోవడం చాలా సులభం. ముందుగా ఒక పాత్ర తీసుకొని స్టవ్‌పైన పెట్టుకోవాలి. ఇప్పుడు అందులో కొంచెం నెయ్యి వేసుకొని వేడి చేయాలి. దీనిలో రవ్వ వేసుకొని లేత బంగారు వర్ణంలో వచ్చేంత వరకు బాగా వేయించుకోవాలి. ఇప్పుడు లేత బంగారు వర్ణంలో వేయించుకున్న ఉప్మాలో సాంబార్ వేసుకొని కలుపుకోవాలి. అందులోనే చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకున్న ఉల్లిపాయ ముక్కలను వేసుకోవాలి. అలాగే కొంచెం కారం వేసుకొని బాగా కలుపుకోవాలి. అలాగే కావాల్సినంత నీరు పోసుకొని, ఉప్పు పోసుకొని మూత పెట్టుకొని బాగా ఉడకపెట్టుకోవాలి. ఉడికిన తరువాత కొంచెం కొత్తిమీర వేసుకొని కాసేపు ఉడికించి కిందకు దించుకుంటే సాంబార్ ఉప్మా సిద్ధమైనట్లే.

# సినిమా న్యూస్



## 35 కోట్ల లాభం.. హీరోకు 15 కోట్లు



ఈ దీపావళికి నాలుగు సినిమాలు రిలీజవుతుండగా.. అందులో మూడు చిత్రాలు. ఆ మూడింటితో సమానంగా, ఇంకా చెప్పాలంటే వాటిని మించి తెలుగు క్రేజ్ సంపాదించుకుంది తమిళ చిత్రమైన డ్యూడ్. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో తెలుగు యువతలోనూ మంచి ఫాలోయింగ్ సంపాదించిన ప్రదీప్ రంగనాథన్ ఇందులో లీడ్ రోల్ చేయడమే ఈ క్రేజ్‌కు ప్రధాన కారణం. డ్రాగన్ ఏదో చిన్న సినిమా అనుకున్నారు కానీ.. అది 150 కోట్ల దాకా గ్రాస్ వసూళ్లు తెచ్చుకుని సంచలనం రేపింది. ఆ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేసిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థే.. ప్రదీప్ కొత్త చిత్రం డ్యూడ్‌ను ప్రొడ్యూస్ చేసింది. ఈ చిత్రాన్ని 65-70 రోజుల్లోనే, అనుకున్న బడ్జెట్లోనే పూర్తి చేశామని, ఔట్ పుట్ కూడా అదిరిపోయిందని ఈ మధ్యే నిర్మాత రవిశంకర్ చెప్పిన సంగతి తెలిసిందే. సినిమా మీద పెట్టిన బడ్జెట్ అంతా నాన్ థియేట్రికల్ రైట్స్ రూపంలోనే వచ్చేసిందట. ఇక థియేటర్ల నుంచి వచ్చేదంతా లాభమే అనుకోవాలి. అటు తమిళంలో, ఇటు తెలుగులో చాలా వరకు మైత్రీ వాళ్లే సొంతంగా డ్యూడ్ మూవీని రిలీజ్ చేస్తున్నారు. థియేట్రికల్ హక్కుల వాల్యూ రూ.30-35 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. ఆ మేర సినిమాకు భారీ లాభమే వస్తుందని అంచనా వేస్తున్నారు. స్వయంగా మైత్రీ రవిశంకరే సినిమా విడుదలకు ముందే టేబుల్ ప్రాఫిట్ తెచ్చిందని చెప్పడం విశేషం. పరిమిత బడ్జెట్లో సినిమా పూర్తయి, నాన్ థియేట్రికల్ బిజినెస్ కూడా బాగా జరగడం, ఓవరాల్‌గా తమకు మంచి లాభం వస్తుండడంతో ఖుషీ అయిన నిర్మాతలు హీరో ప్రదీప్ రంగనాథన్‌కు ఏకంగా రూ.15 కోట్ల పారితోషకం ఇచ్చినట్లు తెలుస్తోంది. మామూలుగా చూస్తే హీరోగా రెండు సినిమాల అనుభవం ఉన్న నటుడికి రూ.15 కోట్లు చాలా ఎక్కువ. కానీ యూత్‌లో తనకున్న ఫాలోయింగ్, అటు తమిళంలో, ఇటు తెలుగులో సంపాదించిన మార్కెట్, తన పెర్ఫామెన్స్.. సినిమాను తన భుజాల మీద మోసే తీరు.. అన్నీ పరిగణనలోకి తీసుకుని చూస్తే 15 కోట్లు తనకు ఎక్కువేమీ కాదని భావించాల్సిందే.

## ‘మీసాల పిల్ల’ ఇచ్చిన కీ హింట్



రీఎంట్రీలో మెగాస్టార్ చిరంజీవి ఇప్పటిదాకా చేసినవి ఆరు సినిమాలు. ‘మన శంకర వర ప్రసాద్’ ఏడో సినిమా. ఈ ఏడు చిత్రాల్లో మూడుసార్లు చిరుతో జట్టు కట్టిన కథానాయిక నయనతార. సీనియర్ స్టార్లకు హీరోయిన్లను సెట్ చేయడం కష్టమవుతున్న రోజుల్లో చిరుతో నయన్‌కు బ్భాగానే జోడీ కుదిరింది. ‘సైరా నరసింహా రెడ్డి’లో చిరు భార్య పాత్రలో కనిపించింది నయన్. ఐతే ‘గాడ్ ఫాదర్’లో మాత్రం ఇద్దరినీ జోడీగా చూపించలేదు. చిరుకు నయన్‌ను చెల్లెలిగా చూపించి పెద్ద షాకిచ్చారు. ఐతే ఆ సినిమా పెద్దగా జనాల దృష్టిలో లేదు కాబట్టి.. ఈసారి చిరు పక్కన నయన్‌ను జోడీగానే తీసుకున్నాడు అనిల్ రావిపూడి. ‘మన శంకర వర ప్రసాద్ గారు’లో చిరు, నయన్ మధ్య బాగానే కెమిస్ట్రీ పండబోతోందని ‘మీసాల పిల్ల’ పాట ప్రోమోలు చూస్తే అర్థమైపోయింది. ఈ పాట సినిమాలో చిరు, నయన్ పాత్రల గురించి.. కథ గురించి కొంత హింట్ కూడా ఇవ్వడం విశేషం. ‘మన శంకర వరప్రసాద్ గారు’ చిరుకు నయన్ మాజీ భార్య పాత్రలో కనిపించనుండడం విశేషం. ‘మీసాల పిల్ల’ పాట లిరిక్స్ గమనిస్తే ఆ విషయం తెలుస్తుంది. ఈ పాటలో “నీ తప్పులు ఒకటా రెండా చిత్రగుప్తుడి చిట్టాలా.. నీ వేషాలు చాల్లే.. నువ్వు కాకా పడితే కరిగేటంత సీనే లేదులే” అని నయన్ అంటే... “రాజీ పడదామంటే రావే మాజీ ఇల్లాలా” అని చిరు అంటాడు. దానికి బదులుగా.. “నువ్వు రోజు పెట్టే నరకంలోకి మళ్ళీ దూకాలా” అని నయన్ రెట్టించి అడిగితే.. “అబ్బా పాతవన్నీ తొడాలా.. నా అంతు ఏదో చూడాలా” అని చిరు బదులిస్తాడు. దీన్ని బట్టి ఇష్టపడి పెళ్లి చేసుకుని విడిపోయిన జంట.. కొన్ని కారణాలతో మళ్లీ కలిసి పని చేయాల్సి రావడం.. తన మాజీ భార్యతో తిరిగి కలవడానికి హీరో ప్రయత్నించడం.. ఈ నేపథ్యంలో కథ నడిచే సంకేతాలు కనిపిస్తున్నాయి. మరి దీని చుట్టూ అనిల్ ఎలాంటి డ్రామా.. కామెడీ నడిపాడో.. ప్రేక్షకులను ఎలా మెప్పిస్తాడో చ్చూడాలి.


## పెద్ది పూర్తీనే కాలేదు.. అప్పుడే సరికొత్త అనుమానాలు.. సుక్కూ క్లారిటీ ఇస్తారా?



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో దిగ్గజ దర్శక ధీరుడుగా పేరు సొంతం చేసుకున్న రాజమౌళి ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పాపులారిటీ అందుకున్నారు. ఈయన దర్శకత్వంలో ‘ఆర్ఆర్ఆర్’ సినిమా చేసి ఏకంగా గ్లోబల్ స్టార్ గా ఎదిగిపోయారు రామ్ చరణ్. రాజమౌళితో చేసిన ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఎస్.శంకర్ తో ‘గేమ్ ఛేంజర్’ సినిమా చేసి భారీ డిజాస్టర్ ను మూటగట్టుకున్న రామ్ చరణ్.. ఇప్పుడు ‘ఉప్పెన’ సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ‘పెద్ది’ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27వ తేదీన రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగు వేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఇంకా పూర్తీనే కాలేదు. అప్పుడే రామ్ చరణ్ నెక్స్ట్ మూవీపై సరికొత్త అనుమానాలు రేకెత్తుతున్నాయి. రామ్ చరణ్ సుకుమార్ తో చేయబోయే ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుంది? ఎలాంటి నేపథ్యంలో రాబోతోంది? అసలు ఈ అనుమానాలకు సుకుమార్ చెక్ పెడతారా ? అంటూ అభిమానులు కూడా అనుమానాలు వ్యక్తం చేస్తుండగా.. తాజాగా ఊహించని విషయం వెలుగులోకి వచ్చింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. విషయంలోకి వెళ్తే.. రామ్ చరణ్ పెద్ది సినిమా తర్వాత ప్రముఖ డైరెక్టర్ సుకుమార్ తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అటు సుకుమార్ కూడా ఈ సినిమా స్క్రిప్ట్ పై పని చేయడం మొదలుపెట్టారు. ఇదివరకే వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన ‘రంగస్థలం’ సినిమాకు ఈ సినిమా సీక్వెల్ అని.. త్వరలోనే షూటింగ్ కూడా ప్రారంభం అవుతుందని నివేదికలు చెబుతున్నాయి. వచ్చే ఏడాది ప్రారంభంలోనే రామ్ చరణ్.. పెద్ది సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని.. ఒక చిన్న విరామం తర్వాత సుకుమార్ సినిమా కోసం సిద్ధమవుతారట. గ్రామీణ ఎంటర్టైనర్ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో రామ్ చరణ్ ఒక విభిన్నమైన లుక్ లో కనిపించబోతున్నారని సమాచారం. అంతేకాదు ప్రస్తుతం సుకుమార్ అతని బృందం చివరి స్క్రిప్ట్ కోసం దుబాయ్లో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు త్వరగానే షూటింగ్ ప్రారంభం కాబోతోంది అని తెలుస్తోంది. ఏది ఏమైనా దీనిపై ఇంకా అఫీషియల్ అనౌన్స్మెంట్ వెలువడాల్సి ఉంది. మరోవైపు రామ్ చరణ్ పెద్ది సినిమాకి కూడా సుకుమార్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సినిమా కథ కథనం విషయంలో ఆయన జోక్యం చేసుకోకపోవడం గమనార్హం. వాస్తవానికి పెద్ది సినిమాకి దర్శకుడిగా వ్యవహరిస్తున్నది ఎవరో కాదు సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన. అయితే తన శిష్యుడు సినిమాకి ఆయన జోక్యం లేకపోవడం అభిమానులు కాస్త అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ చిత్రానికి సహనిర్మాతగా వ్యవహరిస్తున్న సుకుమార్ మరొకవైపు రంగస్థలం సీక్వెల్ స్క్రిప్ట్ పై పూర్తి ధ్యాస పెట్టినట్లు తెలుస్తోంది. అసలుకే వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన రంగస్థలం బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకుంది. మరి ఇప్పుడు ఈ సీక్వెల్ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.


## పెద్ది పూర్తీనే కాలేదు.. అప్పుడే సరికొత్త అనుమానాలు.. సుక్కూ క్లారిటీ ఇస్తారా?

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో దిగ్గజ దర్శక ధీరుడుగా పేరు సొంతం చేసుకున్న రాజమౌళి ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పాపులారిటీ అందుకున్నారు. ఈయన దర్శకత్వంలో ‘ఆర్ఆర్ఆర్’ సినిమా చేసి ఏకంగా గ్లోబల్ స్టార్ గా ఎదిగిపోయారు రామ్ చరణ్. రాజమౌళితో చేసిన ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఎస్.శంకర్ తో ‘గేమ్ ఛేంజర్’ సినిమా చేసి భారీ డిజాస్టర్ ను మూటగట్టుకున్న రామ్ చరణ్.. ఇప్పుడు ‘ఉప్పెన’ సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ‘పెద్ది’ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27వ తేదీన రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగు వేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఇంకా పూర్తీనే కాలేదు. అప్పుడే రామ్ చరణ్ నెక్స్ట్ మూవీపై సరికొత్త అనుమానాలు రేకెత్తుతున్నాయి. రామ్ చరణ్ సుకుమార్ తో చేయబోయే ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుంది? ఎలాంటి నేపథ్యంలో రాబోతోంది? అసలు ఈ అనుమానాలకు సుకుమార్ చెక్ పెడతారా ? అంటూ అభిమానులు కూడా అనుమానాలు వ్యక్తం చేస్తుండగా.. తాజాగా ఊహించని విషయం వెలుగులోకి వచ్చింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. విషయంలోకి వెళ్తే.. రామ్ చరణ్ పెద్ది సినిమా తర్వాత ప్రముఖ డైరెక్టర్ సుకుమార్ తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అటు సుకుమార్ కూడా ఈ సినిమా స్క్రిప్ట్ పై పని చేయడం


మొదలుపెట్టారు. ఇదివరకే వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన ‘రంగస్థలం’ సినిమాకు ఈ సినిమా సీక్వెల్ అని.. త్వరలోనే షూటింగ్ కూడా ప్రారంభం అవుతుందని నివేదికలు చెబుతున్నాయి. వచ్చే ఏడాది ప్రారంభంలోనే రామ్ చరణ్.. పెద్ది సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని.. ఒక చిన్న విరామం తర్వాత సుకుమార్ సినిమా కోసం సిద్ధమవుతారట. గ్రామీణ ఎంటర్టైనర్ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో రామ్ చరణ్ ఒక విభిన్నమైన లుక్ లో కనిపించబోతున్నారని సమాచారం. అంతేకాదు ప్రస్తుతం సుకుమార్ అతని బృందం చివరి స్క్రిప్ట్ కోసం దుబాయ్లో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు త్వరగానే షూటింగ్ ప్రారంభం కాబోతోంది అని తెలుస్తోంది.


Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com